# కాల సర్ప దోషం అంటే ఏమిటి

జ్యోతిష్య శాస్త్రంలో యోగము లు ఎన్నో వస్తాయి. వానికి చాలా ప్రాముఖ్యత ఉన్నది.

యోగము అనగా కలయిక. గ్రహముల కలయిక. అదియే కాకుండా దృష్టి, ఒక ప్లానెట్ కి ఎదురుగా మరొక ప్లానెట్ ఉండటమును "దృష్టి" అంటారు. ఎదురుగ ఉన్న దానిని చూస్తున్నది అని అర్ధము. కొన్ని యోగములు ఫలవంతములు. కొన్ని యోగములు అశుభ యోగములు. జాతక చక్రములో సప్త గ్రహములు, రాహువు కేతువు మధ్యలోకి ఉన్నప్పుడు దీనిని కల సర్ప యోగము లేదా కాల సర్ప దోషము అంటారు. కాల సర్ప దోషము మనుష్యులకు, దేశాలకు, ప్రపంచానికీ వస్తుంది. ఇపుడే, ప్రపంచానికే ఈ దోషం పట్టింది. ఇది ఒక భయానక యోగం. దీనివలన మనుష్యులకు పర్సనల్ గ, ఒక్క దేశానికీ, మరియు సమస్త ప్రపంచమునకు ఒక్కొక్కసారి, ఎన్నో చెడు పరిణామాలు సంభవిస్తాయి. ఉద్యోగాలు పోవటము, ధన హీనతే కాక, నీతి నిజాయితీగా ఉన్న మంచి వారికి సైతం ఎన్నో తీరని కష్టములు కలుగును.

కానీ, కొందరికి కాల సర్ప దోషమున్నా, వారి, కొన్ని మంచి గ్రహములు, శుభ స్థానాల్లో ఉన్న, అనగా బుధాదిత్య యోగము, చంద్ర మంగళ యోగము, లక్ష్మీ యోగం, గజ కేసరీ యోగం ఉంటే, పై చెడు ప్రభావాలు, 50% తగ్గుతాయి. అసలు ఇది నిజంగా చెడు ప్రభావం ఇస్తుందా ? లేదా అని ఎందరో జ్యోతిష్యులు రీసెర్చ్ లు చేశారు. వేలాది జాతకాలు పరిశీలించి చూడగా, ఈ కాల సర్ప దోషం, నిజంగానే చెడు ఫలితాలు ఇస్తుందని, నిరూపించబడినది.

భారత దేశంలో ప్రముఖ ఉత్తమ జ్యోతిషులు, జాతకాలు స్వయంగా పరిశీలించి బాగా సమయం తీసుకుంటారు. వారు, పరమ పవిత్ర జీవితం గడుపుతూ, శ్రీ గాయత్రి తల్లి పాదాలు పట్టుకొని, ఆ తల్లి నమ్మి ఉంటారు. ఎంతో లెఖ్ఖలు కట్టి, చివరగా ఆ తల్లి పలికించినవి తెలుపుతారు. ఇది ఒరిజినల్ జ్యోతిషములు. దీనిలో ఏ పొరపాటు రాదు. ఇపుడు, కలియుగం ప్రకారం, ప్రోగ్రామింగ్ అయినవి చూసి చెప్పటం మరొకటి జరుగుతూ ఉన్నది. అది చాలా సులభంగా అందరినీ జ్యోతిష్యులను చేసింది. జ్యోతిష్కమునకు చాలా అనుష్టానము, ఉపాసనా, శ్రీ గాయత్రీ దేవతా కనెక్షన్స్ హృదయంలో ఉండాలి. వారు చెప్పేది ఎదో ఆషా మాషి కాదు. ఒక జీవితానికి సంబందించిన అది ఎంతో అమూల్యమైనది. దీనిపై ఎన్నో గ్రంధాలు భారతీయ ఋషులు ప్రసాదించినవి ఉన్నవి. జాతక ఫల నారాయణీయము, దత్త నాడీ శాస్త్రము, "శాంతి" రత్న శాస్త్రము, ఇవన్నీ ఎంతో పురాతన గ్రంధాలు. వీటన్నింటి మీద, ఎంతో జ్ఞానము ఉత్తమ భారతీయ జ్యోతిష్యులకు ఉన్నది. వారు జ్యోతిష్యమును వ్యాపార బుద్ధి తో చూడరు. ఎదుటి వారికి ఆపద ఉంటే, వారిని నిజంగా రక్షించాలని హృదయ పూర్వకంగా, శ్రీ గాయత్రీ దేవి ఆజ్ఞ తో సూచనలు ప్రసాదిస్తారు. ఇప్పటికీ మన మణిద్వీప మహా సంస్థానానికి, అలాటి ప్రముఖులు 5 మంది ఉన్నారు. వారు వయస్సులో చాలా పెద్దవారు. ఎవరినీ కలిసికొనుటకు ఇష్ట పడరు. వారి జీవితంలో ఆర్థికంగా ఎంతో కష్టం ఉన్నా, జ్యోతిష్యం నిజాయితిగా చెప్తారు. అలాంటి మహానుభావులు చెప్పిన విషయాలు, మీకు ఇక్కడ తెలియచేస్తున్నాము.

**కాల సర్ప యోగము – గురించి :**

1. రాహువు గురువు తో కలిసిన చో గురు చండాల యోగం అంటారు.

2. రాహువుతో చంద్రుడు కలిసిన, త్రికోణములందుండి, పాప గ్రహములతో, కలిసిన యోగంను పిశాచ యోగం అంటారు. (ఇలాంటి సమయంలో మనుష్యులు నిజంగా ఎదుటివారిని చాలా పీడిస్తారు. ప్రాణ హాని చేస్తారు, జంతువుల్ని చంపుతారు. ఎవరికయినా సరే, మరణం కోరుకుంటారు. వారికి పిశాచ యోగం వలన, ఒక నర రూప రాక్షసుడై శాడిజంతో ఈ లోకంలో ఉంటారు.

3. చంద్రునికి ఇరు వైపులా, అనగా చంద్రుని నుండి ద్వితీయ, తృతీయములందు ఏ గ్రహములు లేనిచో కేముద్ర, దానిని కేముద్ర యోగము అంటారు. (అన్ని పనులు చెడిపోతుంటారు, మన మిత్రులే మనకు పరమ శత్రువులై పోతారు.) వారిపై ఎవరికీ అభిమానం ఉండదు.

4. శని- చంద్రుడు కలిసి ఉన్న ఇది 'విష యోగం' అంటారు. ఈ యోగంలో విష ప్రయోగాలు జరుగుతాయి. చాలా కష్ట కాలం సంభవిస్తుంది.

5. చివరగా, రాహువు కేతువు ల మధ్య మిగతా గ్రహములు చిక్కుకుంటాయి. రాహువు నకు 'కాలం' అనియు, కేతువునకు 'సర్పమని పేరు. పురాతన గ్రంధాలు దీనినే కాల సర్ప యోగము అన్నారు. ఈ యోగము 90% మరణమే ఇస్తుందని సత్యమే చెప్పారు. వేద గణితంలో, ఆల్ జీబ్రా, కోర్టినేట్ జామెట్రీ, త్రికోణమితి, కలన గణితం, న్యుమరికల్ అనాలిసిస్, రియల్ అనాలిసిస్, ఇలా ఎన్నో అంశాలన్నీ, ఇవన్నీ లెఖ్ఖలు వేసే, వేద పండితులు, ఎన్నో లక్షలు

లక్షలుగా గాయత్రీ జపం చేసి సత్య నిష్ఠ కలిగి, ఉత్తమోత్తమ ధర్మ జీవన విలువలతో గడిపిన మహా పండితులు, వయస్సులో, జ్ఞానంలో పండితులూ, పెద్ద పీఠాదిపతుల వద్ద, ఎన్నో గౌరవ బిరుదులు పొందిన వారు, అలాటి వారి వద్ద నుంచి వచ్చే జ్యోతిష్యానికి, ఎంతో విలువుంది. ఇపుడు భారత దేశంలో ఒక వీధికి 50 మంది జ్యోతిషులు, ఎలక్ట్రానిక్ జ్యోతిషం చెప్తున్నారు. దీనికి, దానికే, కోటి రెట్లు వ్యత్యాసముంది.